




# కరపత్రం

SINCE 2014

మంగళవారం జూన్ 10 2025 సంపుటి :0 సంచిక :235 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4


## సిఎం రేవంత్‌ను కలిసిన అడ్లూరి, రామచంద్రనాయక్





కొత్తగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడ్లూరి లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు మంత్రిర్గంలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కూడా అఆయనను అభినందించారు. అడ్లూరి ధర్మపురి నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అలాగే శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా నియమితులైన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు ఉన్నత పదవిలో అవాకాం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. .

## ఓబుళాపురం మైనింగ్ కేసు..

**దోషుల పిటిషన్లపై విచారణ వాయిదా**

ఓబుళాపురం మైనింగ్ కేసుపై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

2లో

## హైదరాబాద్‌లో గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్‌కు శంకుస్థాపన

కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ హైదరాబాద్‌లో పర్యటించారు. నగరంలోని ఐసీఎఆర్-భారత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ ప్రాంగణంలో గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్ పేరుతో ఏర్పాటు కానున్న సంస్థకు శంకుస్థాపన చేశారు.

2లో

## 11 ఏళ్ల మోదీ పాలన..

**ప్రజాసేవలకు స్వర్ణయుగం: అమిత్ షా**



**11 ఏళ్ల మోదీ పాలన ప్రజా సేవలకు 'స్వర్ణయుగం' లాంటిదని కేంద్ర మంత్రి అమిత్ షా కొనియాడారు. ఆయన ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తుచేశారు.**

దిల్లీ: ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ మూడోసారి బాధ్యతలు చేపట్టి సోమవారానికి ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా మోదీ పాలనపై ప్రశంసలు కురిపించారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని 11 ఏళ్ల పాలనను.. ప్రజాసేవ పట్ల సంకల్పం, కృషి, అంకితభావంతో కూడిన 'స్వర్ణయుగం'గా అభివర్ణించారు. పేజి 2లో

## కాళేశ్వరంపై అసత్య ఆరోపణలు చేసి.. నోటీసులతో వేధిస్తున్నారు:



కాళేశ్వరం ప్రయోజనాలు ప్రజలకు తెలుసని, కేసీఆర్‌ను బద్నాం చేయడమే భాజపా, కాంగ్రెస్ అజెండా అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.

2లో

# ఆర్టీసిని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్‌దే

**గత ప్రభుత్వం వదిలించుకోవాలని చూసింది**

**సూర్యాపేటలో 45 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన భట్టి**




గతబిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని పూర్తిగా మూసేయాలని చూసారని, కానీ కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గత పాలకులు ఉంటే ఆర్టీసీ ఎప్పుడో కనుమరుగయ్యేదన్నారు. సూర్యాపేట ఆర్టీసీ డిపోలో 45 ఎలక్ట్రిక్ర్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి భట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..మహాలక్ష్మీ పథకంలో ఆర్టీసీ గట్టెటెక్కిందన్నారు. కాలుష్య రహిత తెలంగాణ లక్ష్యంతో పనిచేస్తున్న ఆర్టీసీకి అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీని వదిలించుకుని ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్టీసీని కాపాడే ప్రయత్నం చేస్తుంది. ఓఆర్ఆర్ పరిధిలో 2,800 ఈవీ బస్సులను తీసుకొచ్చాం. పేజి 2లో

## బస్ పాస్‌దారుకుల ఆర్టీసీ షాక్

**భారీగా పెరిగిన పాస్ ధరలు**

ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ బిగ్ షాక్ ఇచ్చింది. బస్ పాస్ ఛార్జీలను పెంచింది. బస్ పాస్ ఛార్జీలను 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్‌ఆర్టీసీ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది.

2లో

## పాడి కౌశిక్‌రెడ్డిపై కేసును కొట్టేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరణ



హైదరాబాద్: భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై నమోదైన కేసును కొట్టేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. కమలాపురం పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసును కొట్టేయాలంటూ కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. 188 సెక్షన్‌ను కొట్టేసింది. పోలీసులు నమోదు చేసిన మిగతా సెక్షన్లలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని ఆదేశించింది. 2023లో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో తనను గెలిపించకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. దీనిపై నోడల్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. ఇప్పటికే దీనిపై కమలాపురం పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు.

## పథకం మేరకే ప్రభాకర్‌రావు లొంగుబాటు

ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగిపోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు.



2లో

**ఘోరం: రైల్లో నుంచి జారిపడిన ప్రయాణికులు..**


## ఐదుగురు మృతి



ముంబయి: మహారాష్ట్రలోని థాణె జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. రద్దీగా ఉన్న లోకల్ రైలు నుంచి పలువురు ప్రయాణికులు జారిపడ్డారు. ఈ ఘటన లో ఐదుగురు మృతిచెందగా మరికొందరికి గాయాలయ్యాయి. థాణెలోని ముంబ్రా, దివా స్టేషన్ల మధ్య సోమవారం ఉదయం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టర్మినస్ నుంచి థాణె కసారా బయల్దేరిన లోకల్ రైలులో ప్రయాణికులు కిక్కిరిసిపోయారు. పేజి 2లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం జూన్ 10 2025

## తెలంగాణ జీవన స్పర్శ బాపు




ఎవరికైనా తల్లిదండ్రులే ఆదర్శం. బిడ్డలకు వారే నిజమైన హీరోలు. హీరోలంటే 'రీల్' జీవితంలోని వారు కాదు, 'రియల్' జీవితంలోని వారు. ఆ తల్లిదండ్రులు లేని రోజొకటి వస్తుందనే విషయం ఊహకు కూడా రాదు. అకస్మాత్తుగా కన్నవారు దూర మైతే ఆ దుఃఖం ఎంత వేదనాభరితమో ఊహించాల్సిందే. గడ్డం సతీష్ పుస్తకం 'బాపు' అలాంటి వేదనాభరిత తలపోత. గడ్డం సతీష్ తండ్రి రామస్వామి తెలంగాణ పల్లె పేద రైతు. తల్లి అజ్జిరవ్వ (వజ్రమ్మ). 30 గుంటల తరిపొలం, 10 గుంటల శెల్క (పెరడి)లో జీవితమంతా ఆ మట్టితోనే బతికిన పేద రైతు. ఆరుగాలం కష్టించి పనిచేసినా ఆ పూటకు ఎల్లదీసుకోవటమే కనాకష్టంగా జీవితాన్ని గడిపిన కష్టజీవి. ఉన్నొక్క బిడ్డ పెండ్లి కోసం తరిపొలాన్ని, కన్న కొడుకు కాలేజీ ఫీజు కోసం ఇంటి పైకప్పుగా ఉన్న రేకులను అమ్మిన కూలి రైతు. ఆయన జీవితాన్ని చెప్పే క్రమంలో తెలంగాణ జీవన సౌందర్యం ఈ పుస్తకం పేజీల నిండా పరుచుకున్నది. 'బాపు'లో విజువల్ ఫ్రేమ్ లన్నీ రవివర్మ గీసిన అందమైన సహజమైన తెలంగాణ జీవన చిత్రాల వంటివి. ఈ పుస్తకంలో ఉన్న ఇరవై రెండు దృశ్య ఖండికలలో మొదటి మూడు సతీష్ తండ్రి గడ్డం రామస్వామి స్మరణలో రాసినవి కాగా, తర్వాతి ఆరు ఆయనతో ఉన్న ఆవిరవని అనుభవాలు, జ్ఞాపకాలు. సతీష్ రాతలో ఉత్తర తెలం గాణ యాస వన్నెలద్దుకున్నది. తెలంగాణ మట్టి పరిమళం అద్దుకున్న భాష ఎంత అందమైనదో సతీష్ రాసిన ప్రతి వాక్యం లోనూ కనపడుతుంది:

"ఎప్పుడు అడ్లమ్మినా లాగోడి కర్సులు, కైకిలోళ్ల కర్సులు అన్నివోను మిగిలేటియి రెండు వేలో, మూడు వేలో. అవిదెచ్చి అజ్జిరవ్వకిస్తే వాటిని ఓరకు వెట్టేది అమ్మ. ఓరకు వెట్టుడంటే బ్యాంకు లాకర్లనో, అల్మార్లనో గాదు. ఇటుకపెల్లల కిందనో, బియ్యం సంచిల్నో.. సందుగుల్నో దాసివెట్టేది. ఇగ ఇంట్ల పైసలుంటే బాపు చేతులుత్తగుండయి. వాటిని నాల్గయిదు సార్లు లెక్కవేత్తడు. అట్లెందుకు, అన్ని సార్లు లెక్కవెడ్తవే బాపు.. అని నేనోసారి అడిగిన. 'మీ అయ్య ఊకె లెక్కవెడ్తే పైసలు డబులైతయిరా' అని అజ్జిరవ్వ పరాష్కమాడుకుంట ఇల్లూడుస్తున్నది. 'నిజమేనానె బాపు' అని అడిగిన. 'దాని మొకం.. అదట్లనే ఒర్రుతది బిడ్డా. మన జేతుల గిన్నిగనం పైసలెప్పుడుంటయిరా, అడ్ల పైసలొచ్చినప్పుడేనాయె! రెండు మూడ్రోజులైతే ఎక్కడియక్కడ గడ్తం. అట్లా గట్టినంక మనకేం ఉంటయి. ఐదార్నెల్లు కట్టవడ్తె అచ్చిన పైసల్ని నాలుగైదు సార్లనన్న లెక్కవెట్టుకోవద్దారా? కట్టాన్ని కండ్ల నిండా సూసుకోవద్దారా కొడుకా?" ('రేకుల కింద రెక్కలు')

ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చినంక పెట్టుబడులు, చేసిన అప్పులు పోను ఏమీ మిగలని జీవితాలకు, వడ్లు మార్కెట్‌కు పంపి అమ్మిన తర్వాత వచ్చిన బిల్లు పైసలనే తనివిదీరా లెక్కవెట్టి తుర్తిపడే తెలంగాణ రైతు జీవితాల మురిపాలు, ఆనందాలకు ఇదొక తార్కానం.

తెలంగాణ జన జీవితంలోని కష్టనష్టాలు, కన్నీళ్లు, చిన్న చిన్న ఆనందాలు, పిల్లల మురిపాలు ఒక ఎత్తు అయితే, శ్రమజీవుల జీవనంలోని ప్రజాస్వామికత మరో ఎత్తు. స్త్రీ పురుష సమానత్వం విలువల గురించి సిద్ధాంతాలు, వాద సంవాదాలు ఎన్నో ఉన్నాయి. కానీ, సహజంగానే తెలంగాణ జన జీవితంలో ప్రజాస్వామికత, స్త్రీ పురుష సమానత్వం అడుగడుగునా కనిపిస్తుంది. గడ్డం సతీష్ తండ్రి రామస్వామి, తల్లి అజ్జిరవ్వనే తీసుకుంటే%-% రామస్వామి పొద్దున ఎగిలివారంగనే (అంటే ఉదయం నాలుగున్నర ఐదు గంటలకు) లేసి పొయ్యి అంటివెడ్తడు. కిరసనాయిల్, ఇంకా ఇతర చెత్తా చెదారం లేకుండనే పొయ్య అంటివెట్టుట్ల అతనికి అతనే సాటి. పొయ్యి అంటివెట్టి ఇంటిల్లి పాదికి ఆ పొయ్యి మీద చాయ వెడ్తడు. ఆ తర్వాత అజ్జిరవ్వ లేసి బాసన్లు తోమి పొయ్యి అల్కి, ఇంటిముంగట వాకిలు ఊడుస్తది. అప్పుడు రామస్వామి బోరింగ్ కాన్నుంచి బిందెల నీళ్లు తెచ్చి వాకిట్ల సల్లుతడు. రామస్వామి నీళ్లు జల్లితే అజ్జిరవ్వ ముగ్గులేస్తది. అజ్జిరవ్వ బట్టలుతికితే రామస్వామి ఆరేస్తడు. ఏడెనిమిది గంటలకల్ల ఇంత వండి బిడ్డకు బడికి సద్దిగట్టి, మిగిలింది గిన్నెల వెట్టుకొని, నెత్తిమీద గంప ఎత్తుకొని బాయికాడికి బయల్దేరుతరు. ముంగట రామస్వామి, ఎనుక అజ్జిరవ్వ. రామస్వామి వాడ్కకల్లు ఇంత తాగి సొలుగుకుంట వచ్చినా అజ్జిరవ్వ పరాష్కం ఆడుకుంటనే మొట్టీలు మొత్తినా, రామస్వామి నవ్వుకుంటనే, "ఇగ సాల్ తియ్యే.. ఎగసెక్కాలు. నేను కొంచెం సొల్గిన కనీ.. కిందవడి ఇజ్జిత్ కచ్‌రా చేసుకొని ఎచ్చీర్కం కాలె తియ్యే" అని చెప్పుకుంటడు. ఎన్ని కష్టాలొచ్చినా కలిసి మాట్లాడుకొని ఎల్లదీసుకునే ఉపాయం జేస్తరు. ఆలు మొగలుగా స్త్రీ పురుషుల సహజీవనం ఎంత ప్రజాస్వామికంగా ఉంటదో తెలంగాణ జన జీవితమే తార్కానం.

ఈ ప్రజాస్వామిక జీవనం యాంత్రిక మధ్యతరగతి నగర జీవితాల్లో చూడటం సాధ్యం కాదు. పిల్లలను నాలుగైదేండ్ల నుంచే ప్రత్యేక పడకగదుల్లో బంధించే నవనాగరిక జీవనంలో అమ్మానాన్నల అనురాగ స్పర్శ వారికి అందుతున్నదా? నిజానికి ఇవ్వాళ పిల్లల్లో ఉన్న మానసిక వికారాలకు పునాది ఇక్కడనే ఉన్నదా? ఈ మధ్యన బంధువు పురుడు పోసుకుంటే%-% పరామర్శ కోసం ఓ హాస్పిటల్‌కు పోయిన. పుట్టిన ఒక రోజు పసికందు ఏడుస్తుంటే, ఆపరేషన్ తర్వాత ఇంకా కదల్లేని స్థితిలో ఉన్న తల్లి దగ్గర పడుకోబెడితేనే పాపకు తల్లి స్పర్శ అందుతుందనీ, అప్పుడే పాప ఏడుపు మానుతుందని నర్సులు చెప్పటం విని కదిలిపోయాను. తల్లి స్పర్శ లేకుండా చేయటమే నాగరికత అయితే, అది అనవసరం. ఈ నేపథ్యంలో గడ్డం సతీష్ రాసిన 'బాపు' తెలంగాణ తల్లి స్పర్శ.

### ఘోరం: రైల్లో నుంచి జారిపడిన ప్రయాణికులు..

## ఐదుగురు మృతి

మొదటి పేజీ తరువాయి

రద్దీ కారణంగా అనేక మంది డోర్ల వద్ద వేలాడుతూ కన్పించారు. రైలు ముంబ్రా స్టేషన్ సమీపంలోకి రాగానే ప్రయాణికులు అదుపుతప్పారు. దీంతో 10-12 మంది ప్రయాణికులు జారి పడిపోయారు. అదే సమయంలో పక్కనే ఉన్న పట్టాలపై ఎక్స్‌ప్రెస్ రైలు వెళ్లింది.

ఈ ఘటనలో ఐదుగురు ప్రయాణికులు మృతిచెందగా.. మిగతా వారికి గాయాలయ్యాయి. సమాచారమందుకున్న రైల్వే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ప్రమాదం కారణంగా ఈ మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది.

## బస్ పాస్‌దారుకుల ఆర్టీసీ షాక్

మొదటి పేజీ తరువాయి

సాధారణ ప్రజలతోపాటు- స్టూడెంట్ పాస్ ధరలను సైతం పెంచింది. ప్రస్తుతం ఆర్డినరీ బస్ పాస్ నెలకు రూ.1,150 ఉండగా.. దానిని రూ. 1,400కు పెంచింది. అలాగే మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ ధర ప్రస్తుతం రూ.1,300 ఉండగా.. ఆ ధరను రూ.1,600కు పెంచింది. ఇక మెట్రో డీలక్స్ పాస్ రూ.1,450 ఉండగా.. ఆ ధరను రూ.1,800కు పెంచింది. అలాగే గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ బస్ పాస్ ధరలనూ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కొత్త బస్ పాస్ ధరలు ఈరోజు నుంచే అమల్లోకి వస్తాయని టీజీఎస్ ఆర్టీసీ స్పష్టం చేసింది. ఈ ఛార్జీల పెంపుతో నగరవాసులపై అదనపు భారం పడనుంది. మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల కోసం మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ఈ పథకం అమలుతో ఆర్టీసీ తీవ్ర నష్టాల బాటలో నడుస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని మండిపడుతున్నారు. మరోవైపు తమ జీతభత్యాలు పెంచాలంటూ ఆర్టీసీ కార్మికులు గత నెలలో సమ్మెకు పిలుపునిచ్చిన విషయం విదితమే. అయితే ఆర్టీసీ కార్మిక నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. దీంతో ఈ సమ్మెను ఆర్టీసీ కార్మికులు తాత్కాలికంగా వాయిదా వేశారు.ఇక అదే సమయంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె పిలుపుపై సీఎం రేవంత్ రెడ్డి ఓ కార్యక్రమం వేదికగా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు. ఆ అప్పులకు వడ్డీలు చెల్లించడంతోనే తమ ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో కొంత భాగం వెళ్లిపోతుంద న్నారు. అలాంటి వేళ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే.. పరిస్థితి మరింత కష్టంగా మారుతోందని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సమ్మెపై పునరాలోచన చేసుకోవాలంటూ ఆర్టీసీ కార్మిక నేతలకు సూచించారు. అలాంటి వేళ.. ప్రభుత్వంతో జరిగిన సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చిన ఆర్టీసీ కార్మిక నేతలు ఈ సమ్మెను వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

## 11 ఏళ్ల మోదీ పాలన..

### ప్రజాసేవలకు స్వర్ణయుగం: అమిత్ షా

మొదటి పేజీ తరువాయి

మోదీ మూడో హయాంలో మనదేశం స్వావలంబన వైపు వేగంగా పరుగులు తీస్తుందన్నారు.

"దేశ ప్రజల జీవితాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి.. భారత్‌ను ప్రతి రంగంలోనూ నంబర్ వన్‌గా మార్చేందుకు ఈ ప్రయాణం కొనసాగుతోంది. ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోంది. బలమైన నాయకత్వం, దృఢమైన సంకల్పం, ప్రజాసేవ పట్ల తపన ఉంటే.. సుస్థిర పాలనను అందించొచ్చని మోదీ ప్రభుత్వం నిరూపించింది" అని అమిత్ షా కొనియాడారు.

2014లో మోదీ ప్రధాని బాధ్యతలు చేపట్టేనాటికి కేంద్ర ప్రభుత్వంలో ఎన్నో విధానపరమైన లోపాలు ఉన్నాయని అమిత్ షా గుర్తుచేశారు. కుంభకోణాలు తారస్థాయికి చేరాయని, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందని అప్పటి యూపీఏ సర్కారును విమర్శించారు. అస్తవ్యస్తమైన వ్యవస్థలను మోదీ సర్కారు గాడిలో పెట్టిందని అన్నారు. 11 ఏళ్ల ఆయన పాలనలో దేశాభివృద్ధి వేగంగా పయనిస్తోందని అన్నారు.

రైతులు, మహిళలు, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారని కేంద్రమంత్రి తెలిపారు. బుజ్జగింపు రాజకీయాలకు బదులు.. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. జాతీయ భద్రతా విధానంలో కఠిన వైఖరి అవలంబిస్తున్నామని, జమ్ముకశ్మీర్, ఈశాన్య భారతంలో శాంతిని నెలకొల్పామని గుర్తుచేశారు. నక్సలిజం చివరి దశలో ఉందన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వదిలిపెట్టేదే లేదని 'ఆపరేషన్ సిందూర్'తో మోదీ సర్కారు స్పష్టమైన హెచ్చరికలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు.

### కాళేశ్వరంపై అసత్య ఆరోపణలు చేసి..

## నోటీసులతో వేధిస్తున్నారు:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కాళేశ్వరం ప్రయోజనాలు ప్రజలకు తెలుసని, కేసీఆర్‌ను బద్నాం చేయడమే భాజపా, కాంగ్రెస్ అజెండా అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్(%ఖు=%) అన్నారు. కాళేశ్వరం అంశంపై ఏర్పాటు చేసిన సిట్ ఎదుట సోమవారం మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ కాళేశ్వరం గురించి మీడియాతో మాట్లాడారు. మరో దేశంలో ఈ ప్రాజెక్టును నిర్మించి ఉంటే చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేదని, మన దేశంలో కాంగ్రెస్, భాజపా రాజకీయాలకు పావుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

"ప్రాజెక్టు అనేది వ్యక్తిగత నిర్ణయం కాదు. మంత్రివర్గ ఆమోదంతోనే నిర్మాణం చేపట్టాం. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం. ఆచరణలో పెట్టే బాధ్యత అధికారులు, యంత్రాంగంపై ఉంటుంది. ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగలేదు. కాళేశ్వరం అంశంలో దాచాల్సిందేమీ లేదు. అసత్య ఆరోపణలు చేస్తూ నోటీసులతో వేధిస్తున్నారు. కమిషన్ ముందు హరీశ్‌రావు పూర్తి అంశాలు వివరించారు. కేసీఆర్ కొత్తగా చెప్పేదేమీ ఉండదు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసే విధ్వంసకర కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నడుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు భయపడే వారెవరూ భారాసలో లేరు. మీడియా మేనేజ్‌మెంట్‌తో ప్రధాని మోదీ దృష్టిలో పడేందుకు రేవంత్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు" అని కేటీఆర్ విమర్శించారు.

## పథకం మేరకే

### ప్రభాకర్‌రావు లొంగుబాటు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగిపోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబంతో అమెరికాలో కౌన్సిలింగ్ పూర్తయిందని అందుకే ఆయన లొంగిపోయారని చెప్పారు. కాంగ్రెస్, భాజపా, భారాస నేతల ఫోన్లు ట్యాప్ చేశారని విమర్శించారు.

"జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు. ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి. ఫోన్ ట్యాప్ చేసి ఏం చేశారు? ఆడియోలు ఎవరికి పంపారు? ట్యాపింగ్ ఆడియోలను అడ్డుపెట్టుకొని ఎవరిని బెదిరించారు? కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క అవినీతి కేసు విచారణ ముందుకు సాగలేదు. ప్రభాకర్‌రావు, సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందే" బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## ఆర్టీసిని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్‌దే

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర వ్యాప్తంగా ఈవీ బస్సులను దశల వారిగా ప్రవేశపెడతాం. మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా నడుపుతున్నాం. దేశంలో విజయవంతంగా నడిపిన రాష్ట్రం లేదు . 182 కోట్ల జీరో ఉచిత టిక్కెట్లు- ఇచ్చాం. 6088 కోట్ల రూపాయలు మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి చెల్లించాం. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీని ఆర్థికంగా పరిపుష్టి చేశాం. లేదంటే ఆర్టీసీకి ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి ఉండేది కాదని అన్నారు భట్టి విక్రమార్క. మహాలక్ష్మి పథకం పేరిట ఉచిత ప్రయాణంతో కొందరు ఆందోళన చెందారని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలు ఉచిత ప్రయాణం చేసినా ప్రభుత్వం ఆర్టిసికి డబ్బులు చెల్లించిందని అన్నారు. ఆర్టిసిలో ప్రయాణించిన మహిళలకు 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేసిందని తెలియజేశారు. ఆర్టిసికి ప్రభుత్వం రూ. 6,088 కోట్లు- చెల్లించిందని, ఆర్టిసి బస్సులు పూర్తి సామర్థంతో నడుస్తున్నాయని చెప్పారు. పూర్తి సామర్థంతో నడుస్తున్నందునే ఆర్టిసి నిలదొక్కుకుందని పేర్కొన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆర్టిసిని ఆధునీకరిస్తున్నామని, ప్రజా ప్రభుత్వం చొరవతోనే ఆర్టిసి లాభాల బాటతో నడుస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లేకపోతే ఆర్టిసి సంస్థ ఉండేది కాదని, హైదరాబాద్ ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఒఆర్ఆర్ లోపల 2,800 బ్యాటరీ బస్సులు తీసుకు వచ్చాం అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతి , సామెల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ , ఎస్పీ నరసింహ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. బస్సులు ప్రారంభించిన తర్వాత బస్సులో మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రయాణించారు.

## ఓబుళాపురం మైనింగ్ కేసు..



మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఓబుళాపురం మైనింగ్ కేసుపై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఓఎంసీ కేసులో సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దోషులు గాలి జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజగోపాల్, అలీఖాన్ వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. సీబీఐ కోర్టు తీర్పు యాంత్రికంగా ఉందని అందులో పేర్కొన్నారు. బెయిల్ మంజూరు చేయాలని కోరారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోకుండానే సీబీఐ కోర్టు తీర్పు వెలువరించిందని చెప్పారు.

కేసు విచారణ సందర్భంలో గాలి జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మూడున్నరేళ్ల పాటు జైలు శిక్ష అనుభవించినట్లు వారి తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. నేరాలకు పాల్పడినందుకే సీబీఐ కోర్టు శిక్ష విధించిందని సీబీఐ తరఫు న్యాయవాది చెప్పారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

### హైదరాబాద్‌లో గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్‌కు శంకుస్థాపన




మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ సోమవారం హైదరాబాద్‌లో పర్యటించారు. నగరంలోని ఐసీఏఆర్-భారత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ ప్రాంగణంలో గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్ పేరుతో ఏర్పాటు కానున్న సంస్థకు శంకుస్థాపన చేశారు. ఈ సంస్థ సిరిధాన్యాల పరిశోధన, అభివృద్ధి శిక్షణ, ప్రాచుర్యం కల్పించే దిశగా కీలక మైలురాయిగా నిలుస్తుందని శివరాజ్‌సింగ్ అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా మిల్లెట్ల ప్రాముఖ్యతను పెంపొందించేందుకు ఇది మార్గదర్శకంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి భగీరథ్ చౌదరి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, వ్యవసాయ పరిశోధకులు, శాస్త్రవేత్తలు, రైతులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో పర్యటిస్తున్న కేంద్రమంత్రులు శివరాజ్‌సింగ్ చౌహాన్, భగీరథ్ చౌదరిని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి కొన్ని అభ్యర్థనలతో కూడిన లేఖను వారికి అందించారు. "కొబ్బరి అభివృద్ధి బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని రాష్ట్రంలో నెలకొల్పాలి. ఆయిల్‌పామ్ రైతులకు గెలల కనిష్ఠ మద్దతు ధర రూ.25వేలుగా నిర్ణయించాలి. ఆయిల్‌పామ్ దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని పునఃసమీక్షించాలి. హార్టికల్చర్ యూనివర్సిటీకి నిధులు మంజూరు చేయాలి" అని లేఖలో విజ్ఞప్తి చేశారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం జూన్ 10 2025

## యాదవుల సమస్యల పరిష్కారమే లక్ష్యం



గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా నెలకొన్న యాదవుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుదామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు.సోమవారం ఇబ్రహీంపట్నం మండలం భర్తీపూర్-మూల రాంపూర్ గ్రామ యాదవ సంఘ భవనంలో సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు తొౌట్ల చిన్నయ్య యాదవ్, మ్యాదరవేని రామంజనేయులు యాదవ్, అంకం శంకర్ యాదవ్ లతో కలిసి పాల్గొని సభ్యత్వ నమోదు చేశారు.

## బలపాలు తింటున్నారా జాగ్రత్త

గజెల్లి రాజేంద్ర ప్రసాద్, కోరుట్ల



చాలామంది చిన్నపిల్లలు, కొంతమంది పెద్ద వాళ్ళు కూడా బలపాలు తింటుంటారు. అయితే దీనికి ప్రధాన కారణం శరీరంలో రక్తం తక్కువ ఉన్నప్పుడు ఇలా తినాలని అనిపిస్తుందని వైద్యులు చెబుతున్నారు. అయితే దీనివల్ల ఎలాంటి పరిస్థితులు ఆరోగ్య సమస్యలు వస్తాయో తెలుసుకుందాం.ముఖ్యంగా కడుపు నొప్పి, అజీర్ణం, పురీష వ్యవస్థలో సమస్యలు వస్తాయట. ముఖ్యంగా గర్భిణులైతే గర్భాశయంలో శిశువుకూ ముప్పునిచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. అలాగే అనీమియాకు గురయ్యే అవకాశం కూడా ఉందట.

## అయోధ్యలో రియల్ ఎస్టేట్ బూమ్





కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి

అయోధ్య రామమందిరం ప్రభావంతో స్థానిక భూముల ధరలు భారీగా పెరిగాయి. ఆలయ చుట్టుపక్కల 10 కిలోమీటర్ల పరిధిలో భూమి రేట్లు 30 నుండి 200 శాతం వరకు పెరిగినట్టు అధికారులు వెల్లడించారు. రకాబ్ గంజ్, దేవకాళి, అవధ్ విహార్ ప్రాంతాల్లో భూముల ధరలు అత్యధికంగా ఉన్నాయని తెలిపారు.ఆలయానికి సమీపంగా చదరపు మీటర్ ధర రూ.26 నుండి రూ.27 వేలు వరకు పెరిగిందని, గతంలో ఇది రూ.6,650కి మాత్రమే ఉండేదని స్థానికులు చెప్పారు.

## మెట్ పల్లిలో చెత్తపై అవగాహన కార్యక్రమం



గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి

మెట్ పల్లి పట్టణంలో సోమవారం ఒక మార్పు అభివృద్ధికి మలుపు 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమీషనర్ శ్రీ టి.మోహన్ పట్టణంలోని 19వ వార్డులో చెత్త గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.కమీషనర్ మాట్లాడుతూ మీ ఇంటి నుండి వచ్చే తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ ఆటోలకు అందించాలని చెప్పారు.దీనికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## జోగన్ పల్లి ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ



– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుచే ప్రారంభం

కరపత్రం కోరుట్ల టౌన్

కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. లబ్ధిదారురాలు తోకల లావణ్య మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయిస్తామని మాయమాటలు చెప్పి మోసం చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించడంతో సంతోషమన్నారు.

# బోధన్ లో మోసానికి పాల్పడిన యువతి అరెస్ట్...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

బోధన్ పట్టణ ప్రాంతంలో మోసానికి పాల్పడిన యువతి ని అరెస్టు చేసినట్లు పట్టణ ఎస్ హెచ్ ఓ వెంకటనారాయణ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మే 30న పబ్బులేటి సోనీ ప్రత్యూష అనే యువతి తాను అనాధ అని అదే బ్యాంక్ కి వచ్చిన నాగన్ పల్లి కి చెందిన శ్రీనివాస్ దంపతులని నమ్మించి వారి అకౌంటు కి 10 లక్షలు పంపుతానని చెప్పి అట్టి డబ్బును తీసి ఇవ్వమని వారిని కోరడం జరిగిందన్నారు. అందుకు వారు ఒప్పుకొని రాత్రి యువతిని శ్రీనివాస్ ఇంటికి తీసుకెళ్ళారని తెలిపారు. రాత్రి సమయంలో యువతి అకౌంటు నుండి వారి అకౌంటులో డబ్బులు వేస్తానని అలా వేయడానికి శ్రీనివాస్ భార్య అకౌంటు,ఎటిఎం కార్డ్, పిన్ నం. సిమ్ కార్డ్ ఇవ్వమని అడగడంతో వారు వివరాలు సోనీ కి ఇచ్చినట్లు పేర్కొన్నారు. అనంతరం అకౌంటు నుండి యువతి 7,49,500 రూపాయలు ట్రాన్స్ఫర్ చేసుకొని, ఐరేండ్ల



నరేష్ సహాయంతో బ్యాంక్ లో నుండి డబ్బులు తీసుకొని పరారీ అయిందన్నారు. ఇట్టి విషయమై శ్రీనివాస్ దంపతు లు ఠాణా లో సోమవారం ధరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పబ్బులేటి సోనీ ప్రత్యూష ని పట్టుకొని ఆమె నుండి 3,80,000 రూపాయల నగదు, రెండు ఐ ఫోన్ లు , ఒక ఒప్పో ఫోన్ ను స్వాధీనం చేసుకుని ప్రత్యూషను రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అపరిచిత వ్యక్తులతో బ్యాంక్ లో ఎటిఎం కార్డ్, పిన్ వివరములు తెలుపకూడదన్నారు. అపరిచిత వ్యక్తులు వారికి ఎవరులేరని వారు అనాధాలని చెప్పగా అలాంటి వారిని నమ్మకూడదన్నారు. బ్యాంక్ ఇతర లావదేవిలకు సంబందించిన వివరములు తెలుపకూడదని పేర్కొన్నారు. గుర్తు తెలియని వారి పట్ల బ్యాంక్, ఎటిఎం సెంటర్ లలో జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులచే ఎటిఎం సెంటర్ ల నుండి డబ్బులు తీయించుకుంటే ఎటిఎం సెంటర్ తిరిగి వెళ్ళేటప్పుడు కార్డ్ ను సరి చూసుకోవాలని,బ్యాంక్ లలో గుర్తు తెలియని వ్యక్తుల చేత డబ్బులు లెక్కించడానికి ఇవ్వకూడదని ఎస్ హెచ్ ఓ వెంకటనారాయణ తెలిపారు.

# బోధన్ లో వికలాంగుల బడి బాట కార్యక్రమం...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

బోధన్ పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపంలో సోమవారం స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో సంస్థ కార్యదర్శి సిద్దయ్య అధ్యక్షతన 0-18 సం.రాల వయస్సు ఉన్న వికలాంగుల బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0-18 సం.రాల వయస్సు ఉన్న మానసిక వికలాంగులు, అంధులు (దృష్టిలోపం గల పిల్లలు) చాలా మంది బడి బయటే వున్నారని, వారిని పాఠశాలల్లో చేర్పించడానికి, వారికి కావలసిన సహాయ సహకరాలు ఉచితంగా అందించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు




తెలిపారు. బోధన్ డివిజన్ లో సుమారు 100 మంది దివ్యాంగుల పేర్లు నమోదు చేసుకొన్నామని, వారందరికి కావలసిన సేవలను ఉచితంగా అందిస్తామన్నారు. దివ్యాంగ బాలల తల్లిదండ్రులుకు దివ్యాంగుల ప్రత్యేక విద్యగురించి అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమములో స్నేహ సొసైటీ



అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, ఐసీడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, స్నేహ సొసైటీ సిబ్బంది, దివ్యాంగులు, వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# సుదర్శన్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వకపోవడం భాధాకరం..

– బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల రాజీనామా...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి అధిష్టానం మంత్రి పదవి కేటాయించకపోవడంతో నిరసన వ్యక్తం చేస్తూ మూకుమ్మడిగా తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు సోమవారం హైదరాబాద్ నగరంలో రాజీనామా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా పీసీసీ డెలిగేట్ గంగా శంకర్ మాట్లాడుతూ సుదర్శన్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



పార్టీలో కొత్తగా వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చి సీనియర్ అయిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నిస్తూ మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలలోపు తమ నాయకునికి మంత్రి పదవి ఇవ్వకపోతే బోధన్ నియోజకవర్గంతో పాటు నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ భూ స్థాపితం కావడం ఖాయమన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నరేందర్ రెడ్డి, పట్టణ, మండలాల అధ్యక్షులు పాషా, నాగేశ్వర్ రావు, రవి, పులి శ్రీనివాస్, ముబీన్ పటేల్, సుధాకర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ నాగభూషణ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శరత్ రెడ్డి, శరత్, హరికాంత్ చారి, చీల శంకర్, వసంత్ రెడ్డి, ప్రమోద్, నవీన్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య....

# ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్

**కరపత్రం ప్రతినిధి బాన్సువాడ జూన్09**

బాన్సువాడ పట్టణంలోని కోన బాన్సువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించడం ద్వారా సూక్షితులైన ఉపాధ్యాయుల చేత పాఠాలు బోధించడం ద్వారా విద్యార్థి తన నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవడం తోపాటు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థికి ఉచితంగా దుస్తులతో పాటు, పాఠ్యపుస్తకాలు, పౌష్టికాహారం కొరకు మధ్యాహ్న భోజనాన్ని అందించడం



జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతోమంది సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగారని, ఉన్నత పదవుల్లో రాణిస్తూ సమాజానికి



ఎంతో సేవ చేస్తున్నారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రాఘవేందర్, చంద్రమోహన్ పురుషోత్తం, గోపాల్, రవీందర్, ప్రకాష్ తారాచంద్, తదితరులు పాల్గొన్నారు

## మేడ్చల్ ఐడీఏలో గుర్తు తెలియని వ్యక్తి శవం

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**



మేడ్చల్ మండలం పరిధిలోని ఐడీఏ మేడ్చల్ ప్రాంతంలో శ్రీనాథ్ స్పిన్నర్స్ పక్కన మధ్య వయస్సు గల ఒక వ్యక్తి మృతదేహం లభించింది.ఇతడు యాచకుడని అనుకుంటున్నారు.విషయం స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించగా నీలం రంగు చొక్కా, నిక్కర్ ధరించి ఉన్నాడని తెలిపారు. మృతుని ఎడమ చేతి పైన 'టి. స్వామి సమ్మయ్య', కుడి చేతి పైన 'శ్రీ' అని పచ్చబొట్లు ఉన్నట్టు తెలిపారు. మృతునికి సంబంధించిన బంధు మిత్రులు ఎవరైనా ఉంటే వెంటనే మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాల్సిందిగా ఎస్సై అశోక్ తెలిపారు.

## సిఎం రేవంత్‌ను కలిసిన అడ్లూరి, రామచంద్రనాయక్

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

కొత్తగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడ్లూరి లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు మంత్రిర్గంలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కూడా అఆయనను అభినందించారు. అడ్లూరి ధర్మపురి నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అలాగే శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా నియమితులైన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు ఉన్నత పదవిలో అవాకాం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. .

# సమీప జిల్లాల్లో నిర్మాణాత్మకంగా ఆర్పివి సంస్థ అడుగులు..

- సూర్యాపేట జిల్లాలో జెట్ స్పీడ్ తో దూసుకుపోతున్న ఆర్ పి వి సంస్థ నూతన కమిటీల నియామకం...
- గల్లి నుంచి డిల్లీ వరకు ముస్లింల హక్కుల సాధనకోసం శాంతియుత ఉద్యమాలు..
- ముస్లిం హక్కుల సాధనకు శాంతియుత ఉద్యమాలలో సయ్యద్ సాదిక్ అలీతో మేము సైతం..అంటున్న సూర్యాపేట జిల్లా నేతలు..
.
- సూర్యాపేట జిల్లా ఆర్ పి వి నూతన కార్యవర్గంను అభినందించిన సయ్యద్ సాదిక్ అలి..

**ఖమ్మం కరపత్రం ప్రతినిధి ఖమ్మం జూన్ 09**

ముస్లిం మైనారిటీ హక్కుల సాధన కోసం, వక్ఫ్ భూముల రక్షణ కోసం, రాజ్యాంగ పరిరక్షణ వేదిక నూతన కమిటీలతో వడివడిగా అడుగులు ముందుకు వేస్తూ జెట్ స్పీడ్ లో



దూసుకుపోతుంది. రాజ్యాంగ పరిరక్షణ వేదిక అంతర్భాగమైన ముస్లిం మైనార్టీల ఐక్యవేదికఅనుబంధ సంఘంతో ఖమ్మం జిల్లాలో ఇప్పటికే పాలేరు నియోజకవర్గం కమిటీల నియామకం జరగగా, ఖమ్మం నగరంతో పాటు ఇతర నియోజకవర్గాలలో కమిటీల ఏర్పాటు శరవేగంగా జరుగుతుంది. ఇందులో భాగంగానే ఇటీవల నిన్న సమీప జిల్లా అయిన మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా, నేడు సూర్యాపేట జిల్లాలో నూతన కమిటీనీ నియమించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్



సాదిక్ అలి మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో రాణించే విధంగా తమ సంస్థ ముందుకు సాగుతుందని అన్నారు.. ముఖ్యంగా ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం, కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు చెందిన హక్కులను హరిస్తుందని ఆయన ఆరోపించారు. ముస్లిం మైనారిటీల హక్కుల సాధన కోసం ప్రతి ముస్లిం మైనార్టీ యువత నడుంబించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు.. రాజ్యాంగ పరిరక్షణ వేదిక ద్వారా తమ హక్కులను సాధించుకునేందుకు శాంతియుత, గాంధేయ మార్గంలో తమ సంస్థ ఉద్యమిస్తూ... పయనిస్తుందని పేర్కొన్నారు.. 33 జిల్లాలలో పూర్తిస్థాయిలో కమిటీలు వేసి ముస్లిం మైనార్టీల హక్కులను సాధించుకునేందుకు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో శాంతియుతంగా జరిగే కార్యక్రమాల కార్యచరణకు త్వరలో శ్రీకారం చుట్టబోతున్నామని ఆయన అన్నారు.. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గ నూతన కమిటీలు అన్ని నియోజకవర్గాలకు ఆదర్శప్రాయమని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి. రాజ్యాంగ పరిరక్షణ వేదిక అధ్యక్షులు ఎస్కే సుభాని పాల్గొన్నారు సూర్యాపేట జిల్లా కోదాడ మండలం తమ్మర బండపాలెం గ్రామ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్ కే సమీర్, ఎస్ కే జలీల్, గౌరవ సలహాదారులుగా ఎస్ కే సొందుమియా , ఎస్కే సలీం, అల్లా బకష్, ఖాదర్, ఎస్కే ఫిరోజ్, ఉపాధ్యక్షులుగా ఎస్కే మజీద్, ఎస్ కే నజీర్, కార్యవర్గ సభ్యులుగా ఎస్కే నాగుల్ మీరా, ఎస్కే నూరుద్దీన్, ఎస్ కే రహీం, ఎస్ కే బషీర్ , ఆసిఫ్, హైదర్, నాగుల్, జానీ, నజీర్ జానీ లను నియమించి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు..

- అనంతగిరి మండలం శాంతి నగర నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలిగారు ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ జేఏసి సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్కే అక్బర్ సాహెబ్, ఎస్ కే ఆసిఫ్ బాబు, గౌరవ సలహాదారులుగా ఎస్ కే మీరా సాహెబ్, ఉపాధ్యక్షులుగా ఎస్కే అల్లాఉద్దీన్, సహాయ కార్యదర్శిగా ఎస్కే అక్బర్, కార్యవర్గ సభ్యులుగా అమీర్ సాహెబ్, లను నియమించి శుభాకాంక్షలు తెలిపారు..

# లేనోళ్లకే ఇందిరమ్మ ఇండ్లు...!

- ఉన్నోళ్లకు ఇచ్చే ప్రసక్తే లేదు
- మొదటి విడతలో బహుపేదోళ్లకు ఇచ్చాం
- మిగిలిన విడతల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తాం
- ఏదులాపురం మున్సిపాలిటీ పర్యటనలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం కరపత్రం ప్రతినిధి**

ఇందిరమ్మ ఇండ్లు లేనోళ్లకే ఇస్తామని... ఉన్నోళ్లు ఆశించినా వాళ్లకు ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చే ప్రసక్తే లేదని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి, తెల్దారుపల్లి, పోలేపల్లి ప్రాంతాల్లో బీటీ, సీసీ రోడ్లకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ప్రజలు ఏరికోరి తెచ్చుకున్న



ఇందిరమ్మ ప్రభుత్వానికి ఏడాదిన్నర పూర్తి కావొస్తుందని తెలిపారు. ఈ ఏడాదిన్నర కాలంలో మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రైతు భరోసా, సన్నాలకు బోనస్, రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్నబియ్యం ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరి చేర్చామని పేర్కొన్నారు. ఇంకా అమలు చేయాల్సిన హామీలు కొన్ని ఉన్నాయని వాటన్నింటిని కూడా ఒక్కరోజు ఆలస్యమైనా అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే సంక్షేమ పథకాలు



ప్రజల దరిచేర్చడంలో కాస్త ఆలస్యమవుతుందని తెలిపారు. తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లను పేదవాళ్లలో బహుపేదవాళ్లకు ఇవ్వడం జరిగిందన్నారు. రెండు, మూడు, నాలుగు విడతలు కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు. ఇప్పుడు ఇళ్లు రాలేదని బాధపడొద్దని రాబోయే విడతల్లో వారికి ఖచ్చితంగా ఇచ్చే బాధ్యత తనదని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో వచ్చే ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసే వారికి ప్రజల ఆశీస్సులు అందించాలని కోరారు.

## చత్రపతి శివాజీ పట్టాభిషేకం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో



**కొత్తపేట కరపత్రం ప్రతినిధి**

కొత్తపేట పాలాటి మాధవస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరు సత్యానందం విచ్చేసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు సత్యానందం మాట్లాడుతూ తెలుగు సంవత్సరం హిందూ నెల జేష్ట శుద్ధ త్రయోదశి నాడు చత్రపతి శివాజీ పట్టాభిషేకం జరిగిందని ఆ సందర్భంగా హిందూ సామ్రాజ్య దివాస్ జరుపుకుంటారని ఆయన తెలిపారు 27 ఏళ్ల పాటు యుద్ధాల్లో గడిపి హిందూ రాజులకు ఆదర్శంగా నిలిచి సవిశాల మరాఠా సామ్రాజ్యం నెలకొల్పిన చత్రపతి శివాజీ ఒక భారతీయ పాలకుడు మరియు బోంస్లేచ రాజవంశం సభ్యుడు తన సొంత స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పరచుకొని మరాఠా సామ్రాజ్యానికి నాంది పలికి రాజ్యానికి అధికారికంగా చత్రపతి పట్టాభిషేకం చేయబడ్డారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆంజనేయులు ఆర్ ఎస్ ఎస్ కొత్తపేట ఖండప్రముఖ్,సంపత్తికనకేశ్వర్రావు మండల అద్యక్షులు,పెదపూడి బాపిరాజు రైతునాయకుడు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సమాజ ఐక్యతకు ప్రతిరూపం కమ్యూనిటీ హాల్..



- ఖమ్మంలో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన.::
- డిప్యూటీ సీఎం భట్టి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్ గౌడ్,

**ఖమ్మం కరపత్రం ప్రతినిధి**

గౌడ సామాజిక వర్గ అవనిత్యం కోసం ఔన్నత్యం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు



మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పొన్నం ప్రభాకర్ లు అన్నారు.. సోమవారం ఖమ్మం జిల్లాలో ని మండల కేంద్రంలో జరిగిన గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చెందిన శంకుస్థాపన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.. మరి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ఉండదని ఉన్నదని అందులో భాగంగానే గౌడ సామాజిక వర్గ అభ్యున్నతి కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని వారున్నారు.. తమ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు గౌడ సామాజిక వర్గ వర్గాలకు సమన్యాయం చేసే విధంగా



పనిచేస్తుందని తమ ప్రభుత్వం పని చేస్తుందని వారున్నారు.. ఎందుకలా మేనిఫెస్టోలో పొందుపరచి అంశాలను కూడా అమలు జరుపుతున్న ఘనత తమ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని వారు ఉద్ఘాటించారు..తొలుత వారు భూమి పూజ నిర్వహించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. గౌడ సమాజ ఐక్యతకు ఈ నూతన కమ్యూనిటీ హాలు ఒక చిహ్నంగా నిలుస్తుందని, అంతే కాకుండా రాబోయే తరాలకు ఇది ఒక దిశానిర్దేశకంగా మారుతుందని వారు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.. గౌడ సమాజ అభివృద్ధిలో ఇది ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిపోతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యా హాస్పిటల్ అధినేత డాక్టర్ నారాగాని రాంప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## యోగా అనేది మహోన్నత సాధనం బండారు




**కొత్తపేట కరపత్రం ప్రతినిధి**

యోగా అంటే ఆశయాలు మాత్రమే కాదని అదో మహోన్నత సాధనం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.అంతర్జాతీయ యోగ దినోత్సవంలో భాగంగా కొత్తపేట మండలం వాడపాలెం పంచాయితీ కార్యాలయంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగా అనేది ప్రాచీన కాలంలో యోగులు,ఋషులు మానవాళికి అందించిన అమూల్యమైన కానుక అని తెలిపారు.యోగా సాధన ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని కోరారు.మనసును,ఆత్మను,శరీరాన్ని ఏకం చేసే శక్తి యోగా సాధన ద్వారా సాధ్యమవుతుందన్నారు.ఇలాంటి మహోన్నతమైన యోగా సాధనకు ప్రపంచ దేశాలు సైతం ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు.ప్రాంగణంలో అందరి చేత యోగా ప్రతిజ్ఞ చేయించిన అనంతరం గ్రామంలో యోగా అవగాహన ర్యాలీని ఎమ్మెల్యే సత్యానందరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## RPV నేత మహమ్మద్ జహంగీర్ మాతృమూర్తి మృతి పట్ల సయ్యద్ సాదిక్ అలి సంతాపం...





**ఖమ్మం కరపత్రం ప్రతినిధి జూన్ 09**

లిరాజ్యాంగ పరిరక్షణ వేదిక డోర్నకల్ నియోజక వర్గ ఇంచార్జ్ మహమ్మద్ జహంగీర్ మాతృమూర్తి అనారోగ్యంతో ఇటీవల పరమపదించారు..విషయం తెలుసుకున్న రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ మహబూబా బాద్ జిల్లాలోని



మరిపెడ బంగ్లా లో గల వారి నివాసంలో ఉంచిన మహమ్మద్ ముంతాజ్ బేగం (99) భౌతిక ఖాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.. జనాజాను మోసి, సంతాపం ప్రకటించారు.. అనంతరం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ



సానుభూతిని వ్యక్తపరిచారు.ఆమెకు (జన్నత్ ) స్వర్గ లోక ప్రాప్తి కలగాలని ఆ అల్లాహ్ ను దువా ద్వారా కోరినట్లు తెలిపారు.. ఈకార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు సయ్యద్ సైదా, జర్నలిస్ట్ జానీపాషా, తదితరులున్నారు.